అనువాదకథ

# తరిగిన వంకాయ ముక్క

## నేను నిరుద్యోగిగా బరంపురంలో బ్రతికే రోజులలో ఒకసారి రెండు రోజుల్నుండీ తిండి లేదు.

**అవి ఆకలి కేకల రోజులు.**

**జేబులో ఒక ఆరాణా బిళ్ల మాత్రమే వుంది.**

నా భార్య పక్కింటికి వెళ్లి నాలుగు రొట్టెలకు సరిపోయే గోధుమ పిండి బదులు తెచ్చింది.

నేను నా జేబులోని ఆరాణా బిళ్లను నా భార్య చేతిలో పెట్టి "బజారుకు వెళ్లి వంకాయలు కొనుక్కురా. మాంచి మసాలా పూర్ణం దట్టించి వంకాయకూర చేయటంలో నిన్ను మించినవారు ఈ బస్తీలో లేరు కదా!" అని కొంచెం పొగిడాను.



"మధ్యాహ్న భోజనం సమస్య తీరినట్లే! మరి రాత్రి భోజనం సంగతేమిటీ?" అని ఆమె కరుకుగా ప్రశ్నించింది.

"ఏం పరేషాన్ కాకు భార్యామణి. అంతా పైవాడు చూసుకుంటాడు గదా" అని నేను నిశ్చింతగా సమాధానమిచ్చాను.

అప్పుడు నా చూపు అలమారాలో వున్న గాజు గ్లాసు లోపలి తాజ్‌మహల్ బొమ్మ పైకి వెళ్లింది. మా పెళ్లైన కొత్తలో నేను నా భార్యకు ఇచ్చిన బహుమతి అది. ఆగ్రాలో తాజ్‌మహల్ చూసిన తర్వాత అక్కడి బజారులో కొన్న బొమ్మ అది. పెళ్లైన కొత్తలో ఎంత సంతోషంగా ఉండేవాళ్లం? తిరిగిరాని బంగారు దినాలవి. ఇరవై రూపాయల ఆ నాసిరకం బహుమతి అందుకుంటూ నా భార్య చెంపల మీద మెరిసిన ఎరుపుల మెరుపులు నాకిప్పటికీ బాగా జ్ఞాపకం.

ఒకసారి మా కష్ట కాలంలో ఆ బొమ్మను ఎంతో కొంత ధరకు అమ్మేసి ఆ పూటకు ఆకలి తీర్చుకుందామంటే నా భార్య ముఖంలో కమ్ముకున్న నల్ల మబ్బులు కూడా నాకు జ్ఞాపకమే!

అప్పుడామె కోపం, బాధ, నిరాశ కలగలసిన చూపులతో "వొద్దు. అమ్మొద్దు. ఇది నువ్వు నాకిచ్చిన ప్రేమకానుక" అన్నది.

అప్పుడు నేను బలవంతపు చిరునవ్వుల్ని నా పెదవులపైకి తెచ్చుకుంటూ "సరే. సరే. దీన్ని అమ్మను. ఇంకా ఏ వస్తువునైనా అమ్మేద్దాం. అయినా పైవాడు ఉన్నాడు కదా? అంతా వాడే చూసుకుంటాడు. అంతా వాడి దయ" అని తాత్కాలికంగా ఆమెను సంతోషపెట్టాను. అట్లా ప్రతి దినం ఏ సమస్య వచ్చినా "పైవాడు వున్నాడు కదా. అంతా వాడే చూసుకుంటాడు" అనటం నాకు అలవాటు అయిపోయింది. కాలం కలిసిరానప్పుడు నేను మాత్రం ఏం చేయగలను?

**మూల కథ: కిషన్‌చందర్**

**అనువాదం: పరవస్తు లోకేశ్వర్**

---

నేను నా ఆలోచనలలో ఉండగానే నా భార్య బజారుకు వెళ్లి నిగనిగలాడే వంకాయల్ని కొనుక్కొచ్చి వాటిని తరగడానికి కత్తిపీట ముందు కూచుంది. మొదటి ముక్క తరగగానే అకస్మాత్తుగా ఆమె తన పని ఆపేసి నా ముఖంలోకి ఆశ్చర్యంగా చూసింది.

"ఏమైయ్యిందీ" అని ప్రశ్నించాను.

"ఇట్లా వచ్చి చూడండి. ఈ వంకాయ లోపల ఏదో రాసి ఉంది"

నేను ఆత్రుతగా వెళ్లి ఆ వంకాయ లోపల రాసి వున్న ఆ అక్షరాల్ని చదివాను. ఆ వంకాయలోని గింజలన్నీ ఒక వరుస క్రమంలో పేర్చినట్టు ఉన్నాయి. వాటన్నింటినీ కలిపి చదివితే అరబ్బీ భాషలో "అల్లా" అని అర్థం వస్తుంది.

మేము ఉంటున్నది హిందువులు, ముస్లింలు సమానంగా ఉండే ఒక మిశ్రమ బస్తీ. క్రైస్తవులు కొద్దిమంది మాత్రమే. వంకాయలోని 'అల్లా' వార్త కార్చిచ్చులా బస్తీ అంతా క్షణాలలో ప్రాకింది. అన్ని మతాలవాళ్లు గుంపులు గుంపులుగా మా ఇంటికి వచ్చారు. హిందువులకు, క్రైస్తవులకు అదొక 'అద్భుతం' అనిపించలేదుగాని ముస్లింలు మాత్రం అల్లా అన్న ఆ అక్షరాల్ని చూసి, చదివి భక్తితో పరవశించి తన్మయులైనారు. బస్తీ ముస్లిం పెద్ద ముల్లా హాజీమియాఁ లోగొంతుతో ఖురాన్ సూక్తుల్ని పఠిస్తూ తన మొదటి నజర్(ముడుపు) ఐదు రూపాయల్ని నాకు చదివించాడు. దానితో నాకు జ్ఞానోదయమయ్యి ఆ వంకాయ పవిత్రతను, భద్రతను దృష్టియందు ఉంచుకున్నవాడనై అలమారా

లోపల గాజు గ్లాసులో ఉన్న తాజ్‌మహాల్ బొమ్మను తీసి వేరేచోట పెట్టి ఆ అద్దాల లోపల ఆ పరమ పవిత్రమైన వంకాయను భద్రపరచి, ఒక విశాలమైన టేబిల్‌పై ముస్లింలకు మత చిహ్నామైన ఆకుపచ్చ గుడ్డను పరిచి, అందరికీ దర్శనం కలిగేటట్లు దానిపై "గాజు గ్లాసు లోపల వంకాయను" పెట్టాను. ఇక దానితో ముల్లా గారు అక్కడే తన మోకాళ్లపై వంగి కూచుని ఖురాన్ లోపలి కుత్బా సూక్తుల్ని బిగ్గరగా అందరికీ వినిపించేలా చదవసాగాడు. ఇంతలో ఓ ఉత్సాహపరుడు అతని ముందు మైక్‌సెట్‌ను అమర్చగా ఆ ప్రవచనాలు బస్తీ అంతటినీ పావనం చేశాయి.

ఇక ఆ తర్వాత రోజులలో ఒక మా బస్తీ నుండేగాక నగరంలోని నలు మూలల నుండి, పక్క ఊళ్ల నుండి తండోప తండాలుగా ముస్లిం ప్రజలు మా ఇంటిలోని వంకాయను తిలకించి తరించటానికి రాసాగారు. ఒక రోజు ఆ గుంపులో నుండి ఒకడు మరొకనితో:

"చూశారా అల్లా ఎంత దయామయుడో! మన లాంటి పరమ భక్తుల్ని కాదని ఈ కాఫిర్ ఇంట్లో ఎలా దర్శనమిచ్చాడో" అని తన ఆవేదన వెలిబుచ్చగా:

"ఆ దైవ లీలలు ఏమని చెప్పుదుము! ఈ మూర్ఖ విగ్రహారాధకులకు బుద్ధి రావాలనే అల్లా ఈ పని చేశాడేమో" అని ఆ మరొకతను జవాబిచ్చాడు.

భక్తుల నజరానాల కాసుల వర్షం నా ఇంట్లో కురిసి కురిసి మొదటి వారంలోనే ఏడు వేల రూపాయలు జమ అయ్యాయి. నేను న్యాయంగా అందులో నుండి ఏడు వందలు ఎవరికీ తెలియకుండా మల్లుగారికి సమర్పించగా ఆయన సంతోషంతో రహస్యంగానే స్వీకరించాడు. మరో ఇరవై రోజులకు ఆ కాసుల వర్షం కాస్తా తెప్పరిల్లి భక్త జన సందోహం చల్లబడింది.

ఒక రోజు రాత్రి ఆ తరిగిన వంకాయ ముక్కను ఆ గాజు గ్లాసులో నుండి ఇవతలికి తీసి అటు ఇటు త్రిప్పి పరిశీలించసాగాను. ఆ అక్షరాల్ని ఇంకో కోణంలో చూడగానే మరో అద్భుతం జరిగిపోయింది. మొద్దు నిద్రలో వున్న నా భార్యను లేపి ఆ వంకాయ ముందు నిలబెట్టాను. ఆశ్చర్యంతో ఆమె తన కళ్లను పెద్దగా చేసిన తన ముక్కు మీద వేలేసుకుని "హరే రామ్". ఆ అరబ్బీ అక్షరాలన్నీ మారిపోయి హిందీ భాషలో ఈ ఓం ఎట్లా వచ్చింది?" అని ఆమె విస్మయంతో నన్ను ప్రశ్నించింది.

---

*నేను సర్వమత సమానత్వంతో నమ్మకం కల్గినవాడిని. కావున పూజారి గారికి ఆయన వంతు వాటా ప్రతిరోజు ముట్టచెబుతూ ఉండేవాడిని. వంకాయలో భగవద్దర్శనం గురించి దేశం నలుమూలల్నుండీ స్వామీజీలు, గురూజీలు, ఆదర్శజీలు విచ్చేసి గంభీరోపన్యాసాలు ఇవ్వసాగారు.*

నేను ఎప్పటిలాగే "అంతా ఆ పైవాడి దయ" అని భక్తితో, వినయంగా సమాధానమిచ్చాను. ఇక నేను ఏమాత్రం జాగు చేయక ఆ రాత్రే మా బస్తీ పూజారి పండిత్ రామ్ దయాల్ ఇంటికి వెళ్లి ఆయన్ని నిద్రలేపి మా ఇంటికి తీసుకవచ్చి మరో కోణంలో అమర్చబడిన "ఆ తరిగిన వంకాయ ముక్కను" చూపెట్టాను. దానితో ఆయన నిద్ర మత్తు వదిలిపోయి ఆయన బుర్ర పాదరసంలా పనిచేయసాగింది.

"హరే రామ హరే క్రిష్ణ. ఈ అక్షరాలు ఓం. మన ఓం. ఇంత కాలం ముస్లింలు ఈ అక్షరాలు అల్లా అని మనల్ని మోసం చేశారు" అని ఆ పండితుడు గగ్గోలు పెట్టాడు. ఆ రాత్రికి రాత్రే హిందూమత సంరక్షక భక్త జనమంతా నా ఇంటి ముందు పోగయ్యారు. జై సియారాం నినాదాలు నింగిని తాకుతున్నాయి. ఆ గోలకు ముస్లింలు కూడా నిద్ర వదిలి నా ఇంటికి చేరుకున్నారు. వారిని చూడగానే పండిత్ రామ్ దయాల్‌కు కోపం నసాళానికి అంటింది "మ్లేచ్ఛుల్లారా! ఇంత కాలం మా ఓం ను మీరు దాచేసి అల్లా అని మమ్మల్ని మోసం చేశారు" అని అరిచాడు. దానితో ఇరు వర్గాల మధ్య వాగ్వివాదాలు చెలరేగి అగ్గి అంటుకుంది. మరో వైపు నా ఇల్లు రామ మందిరం అయిపోయింది. పూజారి పండిత్ రామ్‌దయాల్ సంపూర్ణంగా తన విధి నిర్వహణలోకి దిగిపోయాడు. తరిగిన వంకాయ ముక్క ముందు రాత్రింపవళ్లు రాంభజనలు. మంగళహారతులు, ధూప దీప నైవేద్యాలు.



భక్తుల కానుకలకు, ముడుపులకు, దక్షిణలకు కొదవే లేదు. అప్పుడప్పుడూ పట్టువస్త్రాలు, బంగారు నగలు కూడా సమర్పించబడుతున్నాయి. నేను సర్వమత సమానత్వంతో నమ్మకం కల్గినవాడిని. కావున పూజారి గారికి ఆయన వంతు వాటా ప్రతిరోజు ముట్టచెబుతూ ఉండేవాడిని. వంకాయలో భగవద్దర్శనం గురించి దేశం నలుమూలల్నుండీ స్వామీజీలు,

గురూజీలు, ఆదర్శజీలు విచ్చేసి గంభీరోప న్యాసాలు ఇవ్వసాగారు. హిందూ మతం ఔన్నత్యాన్ని వివరిస్తూనే పర మత దూషకాలకు దిగటంతో ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ముస్లింల వైపు నుండి ముల్లాలు, మౌల్వీలు, ఖాజీలు అందరూ రంగంలోకి దిగారు. ఓం వర్సెస్ అల్లాపై ఉపన్యాసాలు, బహిరంగ సభలు. నగరంలో ఎక్కడ చూసినా హిందువులు హర హర మహదేవ్ నినాదాలు. ముస్లింలు అల్లాహో అక్బర్ నినాదాలు. అంతా వంకాయ మహత్యం. నెల తిరిగేసరికి ఇరవై అయిదు వేల రూపాయలు సంపాదించాను. నా భార్య నన్ను చూసి ముసి ముసి నవ్వులు నవ్వుతుంటే "అంతా పైవాడి దయ" అనటం మాత్రం మరచిపోలేదు.

కొన్నాళ్ల తర్వాత వాతావరణం చల్లబడి కాసుల గల గలల శబ్దం మందగించగానే ఒక రాత్రి నా భార్యను నిద్ర లేపి మళ్లీ ఆ దివ్య స్వరూపమైన వంకాయ ముందు నిలబెట్టి ఆ అక్షరాలను ఒకసారి చదవమన్నాను. ఆ అమాయకురాలు ఓం అని ఉచ్చరించింది. నేను నా హస్తవాసితో ఆ అక్షరాలను కొంచెం సరిదిద్ది "ఇప్పుడు మళ్లీ చూడు" అన్నాను. ఆ అక్షరాలను చూడగానే నా భార్య ఎగిరి గంతేసింది. ఇదేమిటీ ఇది ఏసుక్రీస్తు శిలువ గుర్తు. ఓం గుర్తు ఇట్లా ఎట్లా మారిపోయింది?" అని ఆమె ప్రశ్నించగానే ఆమె నోరు మూసేసి "ష్. అంతా ఆ పైవాడి దయ" అన్నాను గుసగుసగా.

నా అదృష్టంకొద్దీ మర్నాడు ఆదివారం. చర్చికి వెళ్లి ఫాదర్‌కు అంతా విన్నవించు



క్రీస్తు శిలువ అని కొట్టుకోసాగారు. మత కల్లోలాలు జరిగాయి. రాళ్లు రువ్వుకోవటం, కత్తిపోట్లు, గృహ దహనాలు, లాఠీ చార్జీలు, పోలీసు కాల్పులు. చివరికి ముగ్గురు ముస్లింలు, ఇద్దరు హిందువులు ఒక క్రైస్తవుడు ఆ అల్లర్లలో చనిపోయారు. గాయపడినవారు దవాఖానాల్లో షరీకైనారు.

చివరికి పోలీసులు నన్ను అరెస్టు చేయటానికి వస్తున్నారని నాకు ముందే తెలిసిపోయింది. తరిగిన ఆ వంకాయ ముక్కను ఇవతలికి తీసి కిటికీలో నుండి మురికి కాలువలోకి విసిరేశాను. డబ్బు దస్కం మూట కట్టుకుని భార్యామణితో సహా

ఒక రాత్రి నా భార్యను నిద్ర లేపి మళ్లీ ఆ దివ్య స్వరూపమైన వంకాయ ముందు నిలబెట్టి ఆ అక్షరాలను ఒకసారి చదవమన్నాను. ఆ అమాయకురాలు ఓం అని ఉచ్చరించింది. నేను నా హస్తవాసితో ఆ అక్షరాలను కొంచెం సరిదిద్ది "ఇప్పుడు మళ్లీ చూడు" అన్నాను. ఆ అక్షరాలను చూడగానే నా భార్య ఎగిరి గంతేసింది. ఇదేమిటీ ఇది ఏసుక్రీస్తు శిలువ గుర్తు. ఓం గుర్తు ఇట్లా ఎట్లా మారిపోయింది?"

కున్నాను. ఆయన ఆఘమేఘాల మీద తన పదకొండు మంది శిష్యుల్ని వెంట తీసుకుని నా గృహంలోని వంకాయను పావనం చేశాడు. ఇక దానితో ఏసుక్రీస్తు కీర్తనలు మారుమోగాయి. వంకాయలో ఏసుక్రీస్తు పునరుత్థానం అంటూ క్రైస్తవులు ప్రార్థనలు ప్రారంభించారు. శాంతియుత వాతావరణమంతా వంకాయ పుణ్యమా అని కలుషితం అయిపోయింది. అందాకా సోదరుల్లా కలిసి మెలిసి బ్రతికిన మూడు మతాలవారూ అల్లా అనీ, ఓం అనీ,

బొంబాయికి పారిపోయి వచ్చి ఒక టాక్సీ కొనుక్కుని ఆ ఆదాయంపై హాయిగా బ్రతకసాగాను.

ఒక సాయంత్రం సముద్రపు ఒడ్డున ఉన్న బార్‌లో విస్కీ చప్పరిస్తూ ఈ కథంతా నా ప్రియమిత్రుడు మహమ్మద్ బాయ్‌కి చెప్పాను. కథ, గ్లాసులోని విస్కీ రెండూ ఒకేసారి అయిపోయాయి. ఖాళీ గ్లాసును టేబిల్‌పై పెట్టబోతూ దాని లోపలి అడుగు భాగాన్ని చూశాను.

"మహమ్మద్ బాయీ! ఈ గ్లాసు అడుగులోని విస్కీ చుక్కలు ఓం అక్షరంలాగా కనబడటం లేదూ" అని ఆ గ్లాసు చూపించి ప్రశ్నించాను.

అతను గ్లాసును, నన్నూ మార్చి మార్చి చూశాడు. హఠాత్తుగా నా బుజం మీద గట్టిగా చరిచి "అబ్బే సాలే ఇది బరంపురం కాదు. బొంబాయి. ఇక్కడ ఓం, అల్లా, శిలువ అవేవీ నడువవ్. ఇక్కడ పైసా హీ పరమాత్మా హై. ఈ బొంబాయిలో కాసుల గలగలలే తప్ప దేవుళ్లకూ, దయ్యాలకు స్థానం లేదు" అని పకపకా నవ్వాడు.

రాత్రి డ్యూటీ చేయటానికి ఇద్దరం బార్‌లో నుండి ఇవతలికి వచ్చాం.

●

